




# V న్యూస్
తెలుగు దినపత్రిక
మన ఊరు - మన వార్తలు

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21








సంపుటి 9 సంచిక228 మచిలీపట్నం విజయవాడ కాకినాడ గుంటూరు ఖమ్మం వైఎస్ఆర్‌కడప ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరూ 23-1-2023 సోమవారం పేజీలు 4 వెల.రూ 3/-







# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోండి



దిల్లీ: కాలినడకన గస్తీ నిర్వహించడం వంటి సంప్రదాయ పద్ధతుల్ని మరింత బలోపేతం చేసుకుంటూనే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల్లో పోలీసు బలగాలు శిక్షణ పొందాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. ఆదివారం దిల్లీలో 57వ అఖిల భారత డీజీపీ/ఐజీపీల సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కేంద్ర సంస్థలు, రాష్ట్ర పోలీసుల మధ్య సమన్వయం, సహకారం పెరగాలని మోదీ చెప్పారు. కాలం చెల్లిన క్రిమినల్ చట్టాలను రద్దు చేయడంతోపాటు పోలీసు విభాగాల కోసం ప్రమాణాలు రూపొందించాలని చెప్పారు. అధికారులు తరచూ పర్యటించడం ద్వారా సరిహద్దులు, తీరప్రాంత భద్రతలను బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రధాని అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల మధ్య సమాచార మార్పిడి సాఫీగా జరిగేలా జాతీయస్థాయిలో ఒక వ్యవస్థ ఉండడం ముఖ్యమని చెప్పారు. కారాగారాల గురించి మోదీ ప్రస్తావిస్తూ.. జైళ్ల నిర్వహణలో సంస్కరణలు రావాలని అన్నారు. దేశ స్థాయిలో డీజీపీలు, ఐజీపీల సదస్సు నిర్వహిస్తున్న తీరులోనే రాష్ట్రాలు, జిల్లాల స్థాయిలోనూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమకాలీన సవాళ్లపై, ఆదర్శప్రాయమైన నమూనాలపై చర్చించుకోవాలని ప్రధాని సూచించారు.

### వ్యూహాలపై సమగ్ర చర్చ

పోలీసు వ్యవస్థ, జాతీయ భద్రత, ఉగ్రవాద కట్టడికి చేపడుతున్న చర్యలు, సైబర్ భద్రత వంటి అంశాలను సదస్సు చర్చించింది.

మూడు రోజులపాటు కొనసాగిన సదస్సులో సుమారు 600 మంది అధికారులు పాల్గొన్నారు. నేపాల్, మయన్మార్‌లతో సరిహద్దు వివాదాలు, మావోయిస్టుల ప్రాబల్య ప్రాంతాల్లో అనుసరించాల్సిన వైఖరి, కాలపరిమితి తర్వాత కూడా మన దేశంలో కొనసాగుతున్న విదేశీయుల్ని గుర్తించే వ్యూహాలు తదితర అంశాలు దీనిలో చర్చకు వచ్చాయి. విశిష్ట సేవలందించినవారికి పతకాలను ఈ సదస్సులో ప్రధాని ప్రదానం చేశారు.






## ఈనెల 28న విశాఖకు జగన్, కేసీఆర్..?



విశాఖపట్నం:తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరోసారి భేటీ కాబోతున్నారు. విశాఖలోని శారదాపీఠం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి 31 వరకు జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్ , జగన్ లకు ఆహ్వానం అందినట్లు తెలుస్తుంది. దీంతో ఈ నెల 28న జగన్ శారదాపీఠంకి వెళ్లనున్నారని సమాచారం. రాజశ్యామల యాగంలో కూడా జగన్ పాల్గొనబోతున్నారని తెలుస్తోంది. 2019 ఎన్నికలకు ముందు జగన్ ఈ యాగం చేయడం జరిగింది. ఆ తర్వాత అధికారంలోకి రావడంతో.. పలుమార్లు శారదాపీఠానికి వెళ్లి స్వామి ఆశీస్సులు కూడా తీసుకున్నారు.ఇక తెలంగాణ సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమానికి వస్తారనే దానికి ఖచ్చితమైన స్పష్టత రావాల్సి ఉంది. తప్పకుండా ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారని.. స్వామివారి ఆశీస్సులు తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు అంటున్నారు. అయితే ఒకే రోజు ఇద్దరు ముఖ్యమంత్రులు విశాఖకి వస్తే భద్రత కల్పించడం కష్టం కాబట్టి.. నెలాఖరున వచ్చే అవకాశాలున్నాయని ఏపీ బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. విశాఖ రానున్న కేసీఆర్‌కు జగన్ స్వాగతం పలుకుతారా.. లేదంటే వ్యక్తిగత పర్యటనగా భావిస్తారా అనేది చూడాలి.

## కాస్త కఠినంగానే కానిస్టేబుల్ రాతపరీక్ష



అమరావతి: రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం ఆదివారం నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షలో కొన్ని విభాగాల నుంచి కఠినమైన ప్రశ్నలు, మరికొన్నింటి నుంచి కొంత సులువైన ప్రశ్నలు వచ్చాయని అభ్యర్థులు అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన కానిస్టేబుల్ పరీక్షలతో పోలిస్తే ఈసారి ప్రశ్నల స్థాయి బాగా పెరిగిందని పేర్కొన్నారు. సబ్జెక్టుపైన పట్టు, పూర్తి స్థాయిలో అంశాలపై అవగాహన ఉన్నవారే సమాధానాలు గుర్తించగలిగేలా ప్రశ్నలు ఉన్నాయని తెలిపారు. భౌతిక, రసాయన శాస్త్రాలు, ఆంగ్లం నుంచి కఠినమైన ప్రశ్నలొచ్చాయని.. చరిత్ర, పాలిట-తరువాయి 2లో

## తెలుగును కాపాడాలని చెప్పాల్సిరావడమే బాధాకరం



నార్సింగి,: తెలుగు భాషను పరిరక్షించుకోవాలనే విషయాన్ని చెప్పడమే బాధాకరంగా ఉందని, ఇందుకోసం ఉద్యమించాల్సి రావడమూ దురదృష్టకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం తరువాయి 2లో

# ఏపీ సర్కార్ కు డెడ్ లైన్ విధించిన ఉద్గుల సంఘం



అమరావతి:ఏపీ సర్కార్ కు ఉద్యోగుల సంఘం డెడ్ లైన్ విధించింది. ఫిబ్రవరి 05 లోపు తమ డిమాండ్స్ నేరవేర్చాలని లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించడం లేదంటూ గత కొద్దీ రోజులుగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ తో రాష్ట్ర ఉద్యోగ సంఘాల నేతలు భేటీ అయ్యారు. తమ సమస్యల పరిష్కారానికి గవర్నర్ కల్పించుకొని చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తమకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించేలా గవర్నర్ చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నేతలు విన్నవించారు.ఇక ఫిబ్రవరి 5వ తేదీ తర్వాత ఏపీ ఉద్యోగుల ఉద్యమం ఉంటుందని హెచ్చరించారు ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఫిట్మెంట్ తగ్గించిన దాఖలాలు లేవు..కొందరు నాయకులు ఉద్యోగులను పలుచన చేసేలా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. జనంలో మమ్మల్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 5వ తేదీలోపు ఉద్యోగుల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరికలు జారీ చేశారు.

# అమెరికాలో కాల్పుల మోత



మాంటెరీ పార్క్: అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. ఓ అజ్ఞాత వ్యక్తి విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో 10 మంది పౌరులు (అయిదుగురు మహిళలు, అయిదుగురు పురుషులు) దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రిలో చేర్చగా కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లాస్‌ఏంజెలెస్ ప్రాంతంలోని బాల్‌రూం డ్యాన్స్ క్లబ్ వద్ద శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. చైనా నూతన లూనార్ సంవత్సర వేడుకల నేపథ్యంలో వేలాది మంది అక్కడ గుమిగూడారు. ఆ సమయంలో ఓ వ్యక్తి మెషీన్ గన్‌తో వచ్చి కాల్పులకు పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అతడి వద్ద గల ఆయుధాన్ని కొందరు వ్యక్తులు గుంజుకుని పోలీసులకు అప్పగించారు. మాంటెరీ పార్క్ సిటీలో కాల్పులకు పాల్పడిన దుండగుడు పరారీలో ఉన్నాడని, ఆసియాకు చెందిన వ్యక్తిగా భావిస్తున్న అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ఈ నగరంలో 60 వేల మంది జీవిస్తున్నారు. అమెరికాలో ఈ నెలలో జరిగిన బహిరంగ కాల్పుల్లో ఇది అయిదో ఘటన. మొత్తం మీద అన్ని సంఘటనల్లో 21 మంది మృతి చెందారు. లూసియానాలోని నైట్ క్లబ్‌లో జరిగిన మరో కాల్పుల ఘటనలో 12 మంది గాయపడ్డారు.

భారత సంతతి వ్యక్తి మృతి: అమెరికాలోని గ్యాస్‌స్టేషను (పెట్రోల్‌బంక్)లో పనిచేస్తున్న భారత సంతతి వ్యక్తిపై దుండగులు కాల్పులు జరిపి చంపారు. ఈ ఘటన మంగళవారం ఫిలడెల్ఫియా ప్రాంతంలోని టొరెస్‌డాల్‌లో జరిగింది. పాత్రో సిబోరమ్ అనే వ్యక్తి ఇక్కడ క్లర్క్‌గా పనిచేస్తున్నారు. ముగ్గురు దుండగులు మాస్కులు ధరించి.. గ్యాస్‌స్టేషన్‌లోని ఓ గదిలోకి చొరబడ్డారు. అక్కడే విధుల్లో ఉన్న సిబోరమ్‌ను కాల్చి నగదు రిజిస్టర్‌ను దొంగిలించి పారిపోయారు. దొంగలను పట్టించిన వారికి 20 వేల అమెరికా డాలర్లను పోలీసులు రివార్డుగా ప్రకటించారు.




## ఇది న్యాయం కోసం దంగల్

ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడల లాంటి అంతర్జాతీయ వేదికలపై దేశానికి పతకాలు సాధించి వార్తల్లో వ్యక్తులుగా నిలవడం ఆ కుస్తీ ప్రవీణులకు అలవాటు. కానీ, ఇప్పుడు పూర్తి భిన్నమైన పరిస్థితుల్లో వారు, వారి ఆట వార్తల్లోకి ఎక్కాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య పైన, దాని అధ్యక్షుడైన పాలక బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ వికృత వ్యవహారశైలి పైన ధ్వజమెత్తుతూ ఢిల్లీ నడిబొడ్డున బుధవారం నుంచి రెండు రోజులుగా 30 మందికి పైగా మహిళా రెజ్లర్లు నిరసనకు దిగేలా చేశాయి.అంతా కలిపి 200 మందికి పైగా అథ్లెట్లు నిరసనకు దిగడం, అనేక సంగతులు బయటపెట్టడం భారత క్రీడా చరిత్రలో మునుపెన్నడూ చూడని దృశ్యం. ముక్కున వేలేసుకొనేలా సందర్భంకామన్వెల్త్ క్రీడోత్సవాల్లో మూడుసార్లు స్వర్ణాలు సాధించిన వినేశ్ ఫోగాట్ కన్నీరు పెట్టుకుంటూ మహిళా అథ్లెట్లు ఎదుర్కొంటున్న దారుణాల్ని వివరిస్తుంటే గుండె మండిపోతుంది. అన్షూ మలిక్ లాంటి వారు బయటపెట్టిన సంగతులు ఆవేదన రేపుతాయి. సాక్షీ మలిక్, బజ్‌రంగ్ పునియా %--% ఇలా స్త్రీ పురుష తేడా లేకుండా అందరూ జరుగుతున్న అన్యాయాలను కెమెరాల సాక్షిగా ఏకరవు పెట్టాల్సి వచ్చిందిమహిళా రెజ్లర్లుండే హోటల్‌లోనే బస చేయడం, వారు గది దాటి స్వేచ్ఛగా బయటకు రావడానికైనా వీల్లేకుండా తన గది తలుపులు సదా తీసి ఉంచి, తన రోజువారీ పనులు చేసుకోవడం%--% ఇదీ సమాఖ్య అధ్యక్షుడి తీరు. ఇది నియమానుసారమే కాదు నైతికంగానూ సరికాదుబ్రిజ్ గత చరిత్రా గొప్పదేమీ కాదు. గతంలో ఆయన నేరసామ్రాజ్య నేత దావూద్ ఇబ్రహీమ్ బృందానికి సాయపడ్డారట. ఆ కేసులో తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్టయ్యారు. దౌర్జన్యానికి మారుపేరై, ఇప్పటికి 6 సార్లు ఎంపీగా గెలిచారు. 2011 నుంచి పుష్కర కాలానికి పైగా కుర్చీలో ఉంటూ, కుస్తీ సమాఖ్యను సొంత జాగీరుగా మార్చుకొన్నారుఆటను అడ్డంపెట్టుకొని అవి నీతి, అక్రమాలు, వేదికపై ఆటగాళ్ళను చెంపదెబ్బ కొట్టిన దౌర్జన్యాలు, అథ్లెట్లతో అనుచితవర్తనలు... ఇలా ఈ రాజకీయవాది ఘనతల చిట్టా సుదీర్ఘమైనది. సొంత ఊరు లక్నోలో, స్వగృహానికి దగ్గర లోనే సదా మహిళా అథ్లెట్ల శిబిరం పెట్టి, తానూ హాజరయ్యే మనోడి గురించి ఎంత చెప్పినా తక్కువే.క్రీడావ్యవస్థలో ఇలాంటి దుష్టసంస్కృతి చిరకాలంగా ఉన్నదే. ఇటీవల ఏడు నెలల క్రితం కూడా అగ్రశ్రేణి భారత సైక్లింగ్ క్రీడాకారిణి ఒకరు తమ నేషనల్ టీమ్ కోచ్ నుంచి ఇలాంటి వేధింపులే ఎదుర్కొన్నారు. స్లొవేనియాలో క్రీడా శిక్షణా శిబిరంలో కోచ్ అనుచిత ప్రవర్తనపై ఆమె ఏకంగా 'భారత క్రీడా ప్రాధికార సంస్థ' (శాయ్)కు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందిఇటీవలే హర్యానాలో ఓ మహిళా కోచ్ స్వయానా ఆ రాష్ట్ర క్రీడా మంత్రి లైంగిక అత్యాచార పర్వాన్ని బట్టబయలు చేయడం గమనార్హం. ఇంకెన్నో వెలుగులోకి రాని ఫిర్యాదులున్నాయి. ఓ సినీ నటుడి అనుచిత ప్రవర్తనను ఒక హిందీ నటి బయటపెట్టే సరికి, తీగ లాగితే డొంకంతా కదిలినట్టు భారత్‌లో 'మీ టూ' ఉద్యమస్థాయికి చేరిన సంగతి 2018లో చూశాం. ఇప్పుడు కుస్తీ సమాఖ్య సారథి సహా కోచ్‌లపై లైంగిక వేధింపుల ఆరోపణ ఆట వెనుక దాగిన చీకటి కోణాన్ని బయటపెట్టింది.నాలుగు పర్యాయాలు ఒలింపిక్ పతకాలు తెచ్చిపెట్టిన కుస్తీలోనే ఇలాంటి దారుణమైన పరిస్థితి ఉందంటే, ఇతర క్రీడల్లో పరిస్థితిని ఇట్టే ఊహించుకోవచ్చు. 72 గంటల్లో సమాధానం చెప్పాలంటూ కుస్తీ సమాఖ్యకు క్రీడాశాఖ తాఖీదు ఇచ్చింది. కానీ, బ్రిజ్‌ను తొలగించాలి, అథ్లెట్లతో మర్యాదగా ప్రవర్తించాలి, సమాఖ్యను సమూలంగా మార్చాలి లాంటి ఆటగాళ్ళ కనీస డిమాండ్లు తీర్చలేనివేమీ కావు.ఆ మాటకొస్తే సమాఖ్యలో ఇష్టారాజ్యంగా నియమాలు మారుస్తున్నారనీ, తమపై అనవసరమైన అధిక నిఘా ఉంచుతున్నారనీ అథ్లెట్లు చేస్తున్న ఆరోపణలకు బ్రిజ్ బృందం జవాబివ్వాల్సి ఉంది. కానీ, వేధింపుల బాధితులు బాహాటంగా చెప్పాలనీ, సాక్ష్యాలతో నిరూపిస్తే ఉరిశిక్షకైనా సిద్ధమనీ ఆయన అనడం చట్టం ముందూ నిలవని బుకాయింపే. ఇదంతా కాంగ్రెస్ నిర్వాకమనే ఆరోపణ, యూపీ వర్సెస్ హర్యానా వాదన అలాంటివేఆరోపణలు హోరెత్తుతున్నా బ్రిజ్ రాజీనామా చేయకపోవడం విడ్డూరం. ఇక స్వయంగా క్రికెటరైన క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్ రెండోరోజు రాత్రి దాకా నోరెందుకు విప్పలేకపోయారో అర్థం కాదు. ఇన్నేళ్ళుగా కుస్తీ సమాఖ్య సహా అనేక చోట్ల లైంగిక వేధింపుల విచారణ కమిటీలు పెట్టకున్నా ఎలా చూస్తూ కూర్చున్నారో తెలీదు. పాలకులు పతకాల విజేతలతో ఫోన్‌లో మాట్లాడుతూ, ఫోటోలకు పోజులిస్తే చాలదు. బేటీ బచావో... మాటల్లో కాదు, చేతల్లో చూపాలి. దేశవ్యాప్తంగా బ్రిజ్ కనుసన్నల్లో సాగుతున్న సమాఖ్య కార్యవర్గాలన్నిటినీ రద్దు చేయాలి. నిపుణులు సారథ్యం వహించాల్సిన క్రీడాసంస్థల్ని ఇకనైనా రాజకీయాలకూ, ఇలాంటి రాజకీయవాదులకూ దూరంగా ఉంచాలి. అథ్లెట్ల నిరసనకు తలొగ్గి, సమాఖ్యలో అక్రమాలను విచారించడానికి క్రీడాశాఖ త్రిసభ్య సంఘం వేసిందట. అయితే, అది చాలదు. వేధింపులతో వ్యవహారం బరి దాటి నేరాల గిరిలోకి చేరింది. దీనిపై సీబీఐతో సమగ్ర దర్యాప్తు జరపించాల్సిందే, వ్యవస్థను సమూలంగా

# కాస్త కఠినంగానే కానిస్టేబుల్ రాతపరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

విభాగాల నుంచి అడిగిన ప్రశ్నలు కొంత సులువుగా ఉన్నాయని వారు వివరించారు. భౌతిక శాస్త్రం నుంచి మొత్తం 8 ప్రశ్నలు రాగా.. వాటిలో ఆరు కఠినంగా ఉన్నాయని ఓ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు తెలిపారు. భౌగోళిక, ఆర్థిక శాస్త్రాల ప్రశ్నలు ఓ మోస్తరుగా ఉన్నాయని తెలిపారు. వర్తమాన వ్యవహారాలకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ అంశాలపైన ఎక్కువ ప్రశ్నలు అడిగారు. అర్థమేటిక్, రీజనింగ్ ప్రశ్నలు ఓ మోస్తరుగానే ఉన్నాయి.

**నిమిషం నిబంధనతో అవకాశం కోల్పోయిన పలువురు**

ఉదయం 10 గంటలకు పరీక్ష మొదలవగా.. తర్వాత నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించలేదు. ఈ నిబంధనతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అనేక మంది పరీక్ష రాయలేకపోయారు. వివిధ కారణాలవల్ల తాము సకాలంలో కేంద్రానికి చేరుకోలేకపోయమంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోనూ పలు కేంద్రాల్లో అభ్యర్థులు సకాలంలో హాజరు కాలేకపోయారు. ప్రకాశం జిల్లాలోని పలు కేంద్రాల్లో అభ్యర్థులు ఫొటో గుర్తింపు కార్డులు లేకుండా పరీక్షకు హాజరవడంతో అధికారులు వెనక్కి పంపించేశారు. కొన్ని చోట్ల అభ్యర్థులు హాల్ టికెట్లు తీసుకెళ్లకుండా పరీక్షా కేంద్రాలకు వెళ్లారు. ఆ కేంద్రాల సిబ్బంది హాల్ టికెట్ల ప్రింట్లు తీసిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 997 కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ప్రశాంతంగా పరీక్ష జరిగింది.

**4,58,219 మంది హాజరు**

విజయవాడ సిటీ, : మొత్తం 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం పరీక్ష నిర్వహించగా 5,03,487 మంది అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వారిలో 4,58,219 మంది హాజరయ్యారు. 45,268 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిని లెక్కలోకి తీసుకుంటే ఒక్కో పోస్టుకు 75 మంది పోటీపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ రాత పరీక్షకు 91 శాతం మంది హాజరయ్యారని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ మనీష్ కుమార్ సిన్హా వెల్లడించారు. విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 పట్టణాల్లో 997 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించామని చెప్పారు. అభ్యర్థులు ఎవరికైనా అభ్యంతరాలుంటే వెబ్‌సైట్‌లో తెలపవచ్చని సూచించారు. ఎస్సై పోస్టులకూ రాత పరీక్ష నిర్వహించిన తర్వాత దేహ దారుఢ్య పరీక్ష ఉంటుందని తెలిపారు. కానిస్టేబుల్ రాత పరీక్ష ఫలితాలను రెండు వారాల్లోగా వెల్లడించనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఫలితాలను స్కాన్ చేసిన ఓఎంఆర్ షీట్లతో కలిపి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు వెల్లడించింది. మొత్తం 4 సెట్ల ప్రశ్నపత్రాలకు సంబంధించిన ప్రాథమిక 'కీ'ని ఆదివారం విడుదల చేసి, పోలీసు నియామక మండలి వెబ్‌సైట్‌లో ఉంచింది. దీనిపై అభ్యంతరాలుంటే ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా %ఝఅశ్రీ-ంశ్రీజూతీఎఝజూ.స్త్రశీఝ.అఅ% మెయిల్ ఐడీకి పంపించాలని సూచించింది.

**తలకు గాయమైందన్నా.. కనికరించలేదు**

బాపట్ల,: బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలేనికి చెందిన ఆట్ల భూలక్ష్మి కానిస్టేబుల్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించారు. రాత పరీక్ష కోసం తండ్రి నాగిరెడ్డితో కలిసి ద్విచక్ర వాహనంపై బాపట్ల వస్తుండగా కర్లపాలెంవద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వాహనంపై నుంచి కింద పడటంతో యువతి తలకు, తండ్రి కాలికి గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రికి వెళ్లి కట్లు కట్టించుకుని పరీక్ష కేంద్రానికి వెళ్లేసరికి ఉదయం 10.02 గంటలైంది. అప్పటికే 2 నిమిషాలు ఆలస్యమైందంటూ భూలక్ష్మిని గేటు వద్దే ఆపేశారు. మానవతా దృక్పథంతో పరీక్షకు అనుమతించాలని వేడుకున్నా సిబ్బంది అంగీకరించపోవడంతో ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

# తెలుగును కాపాడాలని చెప్పాల్సిరావడమే బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఆదివారం హైదరాబాద్ నార్సింగిలో నిర్వహించిన 'తెలుగు సంగమం-సంక్రాంతి సమ్మేళనం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. బ్రిటిష్‌వారు తమ భావజాలాన్ని, చరిత్రను మనపై రుద్ది, దేశ సంపదనూ దోచుకెళ్లారన్నారు. అయినా నేటికీ వారి ఆలోచనా విధానాలను కొనసాగించడం బాధాకరమన్నారు.కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం భారతీయ భాషలకు పెద్దపీట వేస్తుందన్నారు. స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ తొలిసారిగా భారతీయ భాషలన్నింటిలోనూ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఉన్నత, సాంకేతిక, న్యాయవిద్యలలోనూ భారతీయ భాషలకు పెద్దపీట వేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. బీబీసీ ఇటీవల భారతదేశాన్ని, మన ప్రధానిని అవమానపర్చిందన్నారు. ఇది ప్రధానితో పాటు, మన దేశాన్నీ తక్కువచేసి మాట్లాడడమేనని వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ..మనమంతా తల్లిభాష తెలుగులోనే మాట్లాడేందుకు ప్రయత్నించాలని చెప్పారు. అనంతరం ప్రముఖ సినీదర్శకుడు రాఘవేంద్రరావు, అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.శోభారాజుతో పాటు పలువురిని సన్మానించారు. భాజపా సీనియర్ నాయకుడు, తెలుగు సంగమం వ్యవస్థాపకులు మురళీధరరావు దంపతులు, ఏపీ మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, అన్నమయ్య ప్రాజెక్టు(తితిదే) సంచాలకుడు డా.ఆకెళ్ల విభీషణశర్మ, బంగారయ్యశర్మ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లు, వంటకాలు తెలుగుదనాన్ని ప్రతిబింబించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## భారత రాజ్యాంగంను రక్షించడానికి ను బలోపేతం చేయాలి:

అదిలాబాద్ : దేశంలో కొన్ని శక్తులు రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాయని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమతా సైనిక దళ దక్షిణ భారతదేశ సంఘటకులు మార్షల్ దీపక్ వాగ్మారే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోనీ కైలాష్ నగర్ బుద్ధ విహార్ లో 6వ రోజు కొనసాగుతున్న సమతా సైనిక దళ జాతీయ శ్రామ్నేర్, సైనిక శిబిరంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కూని చేయడానికి కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని దాన్ని అడ్డుకోవాలంటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన మాతృ సంఘటన సంస్థ అయినటువంటి సమతా సైనిక దళంను బలోపేతం చేయాలన్నారు. ప్రతి ఒక్క అంబేద్కర్ వారసుడు తమ బిడ్డలను సమతా సైనిక దళం లో చేర్పించాలని కోరారు.అప్పుడే మనువాద సిద్ధాంతాలను, భావజాలంను అడ్డుకోగలమనీ పేర్కొన్నారు.రాబోయే రోజులలో అంబేద్కర్ ఇజం బ్రతికి ఉండాలంటే బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చాంఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ సభ్యులు మార్షల్ రవిచంద్ర,హర్షవర్ధన్,రమాకాంత్, సత్యపాల్,విశ్వ భూషణ్,శిలానంద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత కుటుంబానికి చల్లపల్లి జడ్పీటీసీ ఆర్థిక సహాయం

**విన్యూస్**:వైసీపీ నేత కుటుంబానికి చల్లపల్లి జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి రూ.పది వేలు ఆర్థిక సహాయం చేశారు. చల్లపల్లి మండలం నడకుదురు పంచాయతీ శివారు రాముడుపాలెంలో మాతంగి కృష్ణమోహన్ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. హ్యూమన్ రైట్స్ చైర్మన్ రాజులపాటి శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ కైలా దాస్ నివాళులు అర్పించారు. కృష్ణమోహన్ కుమార్తెలను చదివించే బాధ్యత తీసుకుంటానని రాజులపాటి కళ్యాణి కుటుంబానికి హామీ ఇచ్చారు.వారితోపాటు ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ కరీముల్లా ఖాన్, అల్లంశెట్టి వెంకటాచలం, గంగాధర్, పెరికె నాగరాజు, రాజులపాటి బద్రి, మెండు వీరబాబు, స్థానిక నాయకులు



మాజీ సర్పంచ్ మాతంగి వేణు, వెంకటాపురం మాజీ సర్పంచ్ నాంచారయ్య, మాజీ మిట్రీ మోపిదేవి పూర్ణ, నాగేశ్వరరావు, వేణు తదితరులు స్థానికులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్



**విన్యూస్**:అసలే రెక్కాడితే గాని డొక్కాడని జీవితం.. ఆపై వెంటాడిన దురదృష్టం. పండగ పూటే అగ్నిప్రమాదం.సర్వస్వం కోల్పోయిన కుటుంబం. అలాంటి ఒక కుటుంబానికి అండగా నిలబడింది మన మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ వివరాల్లోకి వెళితే కృష్ణా జిల్లా పెడన మండలంలోని కోటావాని పాలెం గ్రామంలో సంక్రాంతి పండగ రోజు అగ్నిప్రమాదం జరిగి సర్వస్వం కోల్పోయిన పేరం నాగరాజు మరియు లక్ష్మి ల కుటుంబానికి ఈ రోజు మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ సభ్యులు 2 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు మరియు ? 2000 నగదు అందించడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపినారు.

# కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే ఫోటోగ్రాఫర్ లకు స్ఫూర్తి...



**విన్యూస్**: ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ మరియు కెనాన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మచిలీపట్నం వి.వి.ఎస్ గ్రాండ్ లో ఆదివారం ఎనిమిది గంటల ఫోటోగ్రాఫ్ వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. ఈ వర్క్ షాప్ ను రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల రాష్ట్ర సంఘం లీగల్ అడ్వైజర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ విగ్రహాన్ని జిల్లా పరిషత్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఘనత మచిలీపట్నం ఫోటోగ్రాఫర్స్ కి దక్కిందని అన్నారు. మారుతున్న టెక్నాలజీని నేటి యువ ఫోటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఫోటోగ్రాఫర్లు వృత్తి చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరితో అనుసంధానమైన వృత్తి ఫోటోగ్రఫీ అని బాలాజీ అన్నారు. గత తరాన్ని నేటి తరానికి, నేటి తరాన్ని రాబోయే తరానికి అందించడానికి ఏకైక సాధనం ఫోటోగ్రఫీ అని అన్నారు. విశాఖపట్నం చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ భూపాల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ ఫోటోగ్రఫీ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర సంఘ కోశాధికారి చిలంకుర్తి శేషు అన్నారు. రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్లు శేషు తెలియజేశారు. ఈ సందర్భంగా కెనాన్ కెమెరా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి వరుణ్ మాట్లాడుతూ తమ కంపెనీ ద్వారా అత్యధిక ప్రొడక్ట్స్ ను మార్కెటింగ్ చేయడం జరుగుతుందని, ఫోటోగ్రాఫర్స్ కు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా సెమినార్స్ ఏర్పాటు చేసి టెక్నాలజీని తెలియజేస్తున్నట్టుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, తూర్పు పశ్చిమగోదావరి జిల్లా సంఘం చైర్మన్ రాము, పశ్చిమగోదావరి జిల్లా సంఘ చైర్మన్ శ్యామ్ బాబు, ఏలూరు జిల్లా చైర్మన్ భాష, మచిలీపట్నం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, పూర్వ వర్కింగ్ అధ్యక్షులు శ్రీరామ్, బాబి, సుధా స్టూడియో సుధీర్, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం పెడన అవనిగడ్డ పామర్రు గుడివాడ కు చెందిన పలు ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు.

# ఏపీ హైలెట్స్ మాచర్ల



**వి న్యూ స్** : ...మాచర్ల పల్నాడు జిల్లా మాచర్ల పటణంలో మార్కెట్ యార్డ్ ఆవరణంలో సో మవారం సాయంత్రం నూతన యార్డ్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సామాజ వర్గానికి వైస్ చైర్మన్ కొత్త మాసు పాండు, డైరెక్టర్ గా ఆత్మకూరి నారాయణ కేటాయించినందుకు ఆర్యవైశ్యుల హర్షం వ్యక్తం చేయడం జరిగినది సోమవారం జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమంలో వైస్ చైర్మన్ ,డైరెక్టర్ ల స్నేహితులు బంధుమిత్రులు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు ,ఆర్యవైశ్య సోదరులు అందరూ కూడా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వైస్ చైర్మన్ కొత్త మాసు పాండు తెలియజేశారు....

# మరకాని పరబ్రహ్మంను పరామర్శించిన కొట్టే

**విన్యూస్**:ప్రతినిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి న రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరకాని పరబ్రహ్మం గారి కాలుకు ఫ్రాక్చర్ అయినందున ఆదివారం తెలుగుదేశం పార్టీ నేత కొట్టే వెంకటరావు, రాధా రంగా మిత్రమండలి కృష్ణా జిల్లా అధ్యక్షుడు, బుల్లెట్ ధర్మారావు, ఈ అప్పారావు, కాపు సంక్షేమ సేన నాయకుడు గుడిసెవ విజయకుమార్ లు మరకాని పరబ్రహ్మం గారిని ఆయన నివాసం వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కొట్టే వెంకటరావు మాట్లాడుతూ...ప్రతినిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి,



అందరితో ఆప్యాయతగా ఉండే మరకాని పరబ్రహ్మం గారు త్వరగా కోలుకుని మరలా ప్రజల మధ్యకు రావాలని అన్నారు.

# సర్పంచ్ ల, గ్రామాల సమస్యలపై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

**విన్యూస్**:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, ప్రజలు చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులైన వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అయిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మరియు జిల్లా పరిషత్ చైర్మన్లు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన వారి హక్కులను సాధించుకోవడానికి చేస్తున్నటువంటి పోరాటంలో రాజకీయ పార్టీలకతీతంగా మీ మద్దతు కోరుతూ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొని, మా ఈ పోరాటానికి మీ పార్టీ తరపున మద్దతు తెలియజేసి గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు, పంచాయతీల బలోపేతం కొరకు మీ సలహాలు సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. సర్పంచుల నిధులు ,విధులు, అధికారాల సాధన కోసం మరియు కేంద్ర ప్రభుత్వం 14 ,15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ,,8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల %ూఖీమీ% ఖాతాల్లో జమ చెయ్యాలని, గ్రామ సచివాలయాలను సర్పంచుల అధ్వర్యంలోకి తీసుకురావాలని, సర్పంచులకు , ఎంపిటీసీ లకు రూ:15 వేలు - అలాగే ఎంపీపీ లకు, జడ్పిటిసి లకు రూ,,30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, నరేగా నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలని, పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, గత మూడు న్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని, ఇలా న్యాయబద్ధమైన మా 12 డిమాండ్ల సాధన కోసం పార్టీలకతీతంగా మీ మద్దతు



తెలియజేయాలని రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధికార ప్రతినిధి గళ్ళ తిమోతి పేర్కొన్నారు.

# ప్రతిష్ట బందోబస్తు నడుమ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు జిల్లా అంతట ప్రశాంతం



**విన్యూస్:**కృష్ణాజిల్లా మచిలీపట్నం,పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ విజయవాడ నగర సిపి గారితో కలిసి పెనమలూరు పరిధిలో పలు పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీజిల్లావ్యాప్తంగా 27 పరీక్షా కేంద్రాలలో 18062 మందికి 15817 మంది హాజరు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోం వారు నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలు ఈరోజు జిల్లా అంతట పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా ఎస్పీ శ్రీ పి.జాషువా ఐపిఎస్ గారి స్వీయ పర్యవేక్షణలో ఎక్కడ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా నిస్పక్షపాతంగా పరీక్షలు నిర్వహించబడ్డాయి. పరీక్షా అభ్యర్థులకు ముందుగానే పాటించవలసిన నియమ నిబంధనలు పరీక్షా కేంద్రాల వద్ద హాజరు కావలసిన విధివిధానాల గూర్చి ముందుగానే సూచనలు చేస్తూ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 359 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి, మహిళా అభ్యర్థుల కొరకు ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని కేటాయించడం జరిగింది. వీరితోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్స్ తో నిరంతర పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్ష ముగిసేలా చేశారు. పెనమలూరు పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ మనీష్ కుమార్ సిన్హ, విజయవాడ నగర కమిషనర్ కాంతిరానా టాటా తో కలిసి జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లు అభ్యర్థులను తనిఖీ చేయు విధానం, ఎంతమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయింది మొత్తం వివరాలను ఎగ్జామ్ కన్వీనర్లను అడిగి తెలుసుకున్నారు.బి మొత్తం జిల్లా వ్యాప్తంగా 27 పరీక్ష కేంద్రాలలో 18062 మంది పరీక్ష రాయాల్సి ఉండగా అందులో 15817 మంది హాజరు కాగా,2245 మంది గైర్హాజరు.30 మంది అభ్యర్థులు 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రాలకు పరీక్ష కొరకు హాజరుకాగా వారిని తిరిగి పంపడం జరిగిందిబి

# మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు

**విన్యూస్.వరంగల్** ఆదివారం రోజున తెలంగాణ రైతు సంఘం ఆఫీస్ తమ్మెర భవన్ లో రైతు సంఘం నాయకులు వీరగొని శంకరయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు మాట్లాడుతూరెండోసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం రైతులను మోసం చేసే విధంగామూడు వ్యవసాయ రైతు నల్ల చట్టాలను తీసుకురావడందాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగాఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదృతం చేసే క్రమంలో 2021 డిసెంబర్ లో కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి కేంద్రం దిగివచ్చి తీసుకువచ్చి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయడం జరిగిందిఈ సందర్భంలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదు అని పై ప్రభుత్వ హామీపై ఉద్యమాన్ని ఉపసంహరించుకోవడం జరిగింది కేంద్ర ప్రభుత్వం మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన మూడు నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 26న జిల్లా కేంద్రాల్లో జరుగు ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని అదేవిధంగా తెలంగాణ రైతు సంఘం డిమాండ్లుఏవైతే ఉన్నాయో స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు నిర్ణయించే చట్టం చేయాలిరుణ. విమోచన చట్టం చేయాలి విద్యుత్ సంవరణ బిల్లును ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని 9 డిసెంబర్ 25న కోరగా కేంద్ర ప్రభుత్వం రైతు సంఘం నాయకులతో చర్చల తర్వాతనే బిల్లును ప్రవేశపెడతానని హామీ ఇచ్చింది అందుకు భిన్నంగా బిల్లును ప్రవేశపెట్టింది బిల్లు సెలెక్ట్ కమిటీకి పంపించారు రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి బిల్లు ఆమోదానికి ప్రయత్నం చేస్తున్నది విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి దానికి అనుకూలంగా 26 న మోటర్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని ఈసం పెల్లి బాబు కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల మురళి వీరగోని నాగభూషణం సారంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మండల నూతన అధ్యక్షుడిగా మాదిరెడ్డి సతీష్



భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం 2 వ మండలం నూతన కమిటీ ఆదివారం సాయంత్రం4 గంటలకు స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగాకన్వెన్షన్ హాల్ నందు సమావేశము జరిగింది ఈ సమావేశంలోమండల నూతన అధ్యక్షుడిగా మాదిరెడ్డి సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగాప్రధాన కార్యదర్శులుగా వెన్న పనిరాజ్ .స్వర్ణ మహదేవ మూర్తి ఉపాధ్యక్షులుగా జరుగు వెంకట సుబ్బారావు. కంబాల శ్యామ్ సుందర్ ముచ్చు శ్రీనివాసరావు . చలమలశెట్టి శివరామకృష్ణ. కార్యదర్శులుగామైలా నాగరాజు . బొమ్మన బోయిన రంగారావు. ఎస్ నవీన్. శివకుమార్పాటు:15 మందితో కమిటీ ప్రకటించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర పదాధికారి నాగలింగం అయోధ్యరామచంద్రరావు నడకుతిరి గాయత్రి బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు దువ్వాది ధనలక్ష్మి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సతీష్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ జిల్లా డేటా సెల్ కన్వీనర్ బుర్ర రాధా, కిసాన్ మోస జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శంకర్ బాబు , పుప్పాల హరి బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పక్కదారి పట్టించేలా బండి, సూర్యనారాయణ



**విన్యూస్:**ఉద్యోగుల సమస్యలను పక్కదారి పట్టించేలా బండి, సూర్యనారాయణ కుట్రలు.బండి,సూర్యనారాయణలు ఎక్స్పైరీ డేట్ దాటిన నేతలు ఉద్యోగస్తులతో ఘర్షణాత్మక వైఖరి ముఖ్యమంత్రి కి తగదు. రాష్ట్రంలో ఉద్యోగస్తులకు నూతన నాయకత్వం అవసరం.ఉద్యోగస్తుల్లో ఆదరణ కోల్పోయేలా ముఖ్యమంత్రి ప్రవర్తించవద్దు. మూడేళ్లలో ఏపీఎన్జీవో నేతలు ఉద్యోగస్తులకు సాధించింది శూన్యం. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులతో వ్యతిరేక, సంఘర్షణాత్మక వైఖరి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రికి మంచిది కాదని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు తెలిపారు. కృష్ణా జిల్లా ,చల్లపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగస్తుల సమస్యలను పక్కదారి పట్టించే కుట్రలో భాగంగా ఉద్యోగ సంఘాల నేతలు సూర్యనారాయణ,బండి శ్రీనివాసరావు లు పరస్పర సవాళ్ళ,ఆరోపణలు చేసుకుంటున్నారని సురేష్ బాబు తెలిపారు. సూర్యనారాయణ,బండి శ్రీనివాసరావుల మగతనాలతో రాష్ట్రంలో ఉద్యోగస్తులకు పనిలేదని ఎద్దేవా చేశారు . ప్రధాన ఉద్యోగ సంఘ నేతలు అని చెప్పుకునే వీరు ఎక్స్పైరీ తేదీ దాటిపోయిన నేతలని పేర్కొన్నారు. ఉద్యోగస్తుల్లో తిరిగి తమ ఉనికిని కాపాడుకోవడానికి ఒకరిపై ఇంకొకరు ఉద్యోగస్తులు, సంఘ నాయకులు సిగ్గుపడేలా పురుష పదజాలంతో ఆరోపణలు చేసుకోవడం అవమానకరం అన్నారు.. ప్రభుత్వం ఏర్పడే మూడేళ్లు దాటుతున్నా రాష్ట్రంలో ఉద్యోగస్తులకు ఈ సంఘ నాయకులు సాధించిన ప్రయోజనాలు శూన్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులకు నూతన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. ఈ ఎన్జీవో నేతల సర్వీసులో అక్రమాలు,లోపాలు బలహీనతలు వల్ల ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం చేయలేకపోతున్నారని తెలిపారు. ఇకనైనా ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు,ఆకాంక్ష లను క్షేత్రస్థాయిలో తెలుసుకొని ప్రభుత్వ వైఖరిని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు చినరాజు,మేడేపల్లి సుబ్బారావు, కిరణ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కేపీ రెడ్డయ్యకు నివాళులు అర్పించిన ఎంపీ బీద



( విన్యూస్ - కారకంపాడు ) మాజీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు కొలుసు పెద రెడ్డయ్యకి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు నివాళులు అర్పించారు. ఆదివారం అయన కారకంపాడు వచ్చి అయన చిత్ర పటానికి పూలు సమర్పించారు. అలాగే కేపీ రెడ్డయ్య కుమారుడుమాజీ మంత్రి కె.పి. సారధి ని కలిసి ముచ్చటించారు.

## పరిపాలనతో ప్రజల మనసు గెలవాలి, ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే పాలన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

**విన్యూస్** -తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదు...మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నూజివీడు నియోజకవర్గం ఇన్చార్జి ముద్ర బోయిన వెంకటేశ్వరరావును ప్రైవేట్ ఫంక్షన్ లో మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కొట్టే వెంకటరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి ఇరువురి నేతలు తెలుగుదేశం పార్టీ పటిష్టత, యువనేత నారా లోకేష్ పాదయాత్ర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి నేత కొట్టే వెంకటరావు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు బాదుడే బాదుడు, ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఏ విధంగా చైతన్యపరిచింది అనే విషయంపై చర్చించాము అన్నారు .ఈనెల 27వ తేదీ నుండి టిడిపి యువ నేత నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రకు వైసిపి ప్రభుత్వం ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పరిపాలనతో ప్రజల మనసు గెలవాలి కానీ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే పాలన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన పాలనను వైసీపీ ప్రభుత్వం చేయడం దుర్మార్గం అన్నారు.యువనేత నారా లోకేష్ పాదయాత్ర పై వైసిపి ప్రభుత్వం దుర్మార్గానికి పాల్పడితే సహించేది లేదని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రతిపక్షంపై ఉందని,



గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తుంటే ఎప్పుడూ అడ్డుకోలేదని, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమైన చర్య కాదా అని ప్రశ్నించారు.నారా లోకేష్ పాదయాత్రను వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటే ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టిడిపి నేత కొట్టే వెంకట్రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.


V స్మార్ట్ యాడ్స్

Insurance

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎస్ శ్రీనివాస్. 9246761404 08672-221097

మస్కిటో డోర్స్&విండోస్

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

అద్దెకు ఇవ్వబడును

జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొలగు వారు సంప్రదించండి. లిఫ్టు సౌకర్యం కలదు.

సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. సంప్రదించండి 9848667347

ఆర్గానిక్ తేనె సెల్:7981850205



ఆర్గానిక్ తేనె

మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం

వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)

కేవలం రూ. 449/-లకే

బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.

నందిని ఆటోమొబైల్

సెల్: 7396 7396 79

నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ

సెల్: 9848520822



శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము

జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచించబడును.

వివాహ పొంతన పరిశీలించబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.

సంప్రదించండి: 96407 54054-91828 17435

తక్కువధరకే ప్రకటనలు

ఇల్లు/స్థలం అమ్మలన్నా కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

అమ్మబడును

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ప్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

వంట మనిషి కావలెను

మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

స్థలం అమ్మబడును.

కొకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి

సంప్రదించండి: 7997883575 9347576464


### ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ పోటీలకు పెడన విద్యార్థులు




**విన్యూస్:**పట్టణానికి చెందిన జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలు కొల్లాటి లక్ష్మీ దేవి సారధ్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెడనకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో యన్. మోహన్ దుర్గా మణికంత, వి.వినయ్ కుమార్ దేశ రాజధాని ఢిల్లీలో విజయ దుందుభి మోగించారు.జాతీయ స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ స్మార్ట్ సొల్యూషన్ ఫర్ ఎకో పొల్యూషన్ నందు భారతదేశంలో మొత్తం 23 ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో అమెరికా లో జరిగే ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్ పోటీలకు ఎంపికైతే అందులో మన వాళ్ళు కూడా ఎంపికై మన పెడన సత్తా చాటారు. దేశ స్థాయిలో ఎంపిక కాబడి అమెరికా లో జరిగే ఈ పోటిలకు అర్హత సాధించిన వీరిని తీర్చిదిద్దిన గైడ్ టిచర్ కొల్లాటి లక్ష్మీ దేవి, విద్యార్థుల నిజంగా పెడన పట్టణానికి గర్వకారణం.

# లోకేశ్ ఎవరెవర్ని కలుస్తారో ఎలా చెప్పగలం?



**విన్యూస్ అమరావతి:** రాష్ట్రంలో 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్ల పాటు నిర్వహించే పాదయాత్రలో లోకేశ్ ముందు, వెనక, పక్కన ఎవరు ఉంటారో, ఎవరెవరితో మాట్లాడతారో చెప్పడం సాధ్యం కాదని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టం చేశారు. 'ఈ వివరాలన్నీ ముందే ఇవ్వాలని అసలు లేఖ రాసింది డీజీపీయేనా? సజ్జల రామకృష్ణారెడ్డి రాశారా? అనే అనుమానం కలుగుతోంది' అని పేర్కొన్నారు. 'పాదయాత్రలో ఆయన ఎంత మందిని కలుస్తారో ఎలా చెప్పగలం? వారి ఆధార్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాన్ కార్డులను ఎలా ఇవ్వగలం? ఇవన్నీ మీరు పోలీసు అధికారిగా అడుగుతున్నారా? సజ్జల శిష్యుడిగా అడుగుతున్నారా? నాకు తెలిసి దేశంలో మీరు తప్ప ఏ పోలీసు అధికారీ ఇలా అడిగి ఉండరు' అని వర్ల ధ్వజమెత్తారు. అనుమతి ఇవ్వకపోయినా పాదయాత్ర ఆగదని స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'లోకేశ్ పాదయాత్రకు అనుమతి కోరుతూ ఈ నెల 9వ తేదీన డీజీపీకి లేఖ రాశా. 20వ తేదీ వరకు స్పందించలేదు. మరోసారి లేఖ ద్వారా గుర్తు చేశా. 9వ తేదీన మీరు రాసిన లేఖ అందింది. రూట్ మ్యాప్, కాన్వాయ్ వాహన జాబితా తదితర వివరాలివ్వాలని 21న హడావుడిగా మెసెంజర్ ద్వారా ఒక లేఖ పంపారు' అని వివరించారు. పాదయాత్రలో లోకేశ్ లక్షల మందిని కలుస్తారని, ప్రభుత్వ బాధిత వర్గాలూ ఆయనను కలుస్తాయని, వారందరి వివరాలు ఎలా ఇవ్వగలమని ప్రశ్నించారు. 'బ్రిటిష్ హయాంలోనూ ఇంత దారుణంగా పాలించలేదు. అత్యయిక పరిస్థితిలోనూ ఇలాంటి పాలన చూడలేదు. 2017 సంవత్సరంలో జగన్ పాదయాత్ర చేస్తున్నప్పుడు.. దానికి అనుమతి అవసరం లేదని ప్రస్తుత తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రకటన చేశారు. అలాంటిది ఇప్పుడు అనుమతి ఎందుకు? ఇన్ని ఆంక్షలు ఎందుకు పెడుతున్నారు?' అని వర్ల నిలదీశారు. 'మీ నాయకులు పాదయాత్ర చేసే సమయంలోనూ మేం వివరాలు అడగలేదు. మేం పాదయాత్ర చేస్తున్నప్పుడు ఎందుకు అడుగుతున్నారు? ఎవరి సలహా మేరకు ఇలా మిమ్మల్ని మీరు కించపరచుకునేలా లేఖ రాశారు?' అని రామయ్య ప్రశ్నించారు.దుర్మార్గపు ఆలోచన చేస్తున్న వైకాపా: లోకేశ్ పాదయాత్రపై వైకాపా ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనలు చేస్తోందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తోందని రామయ్య దుయ్యబట్టారు. 'ఇబ్బందులు పెట్టి అయినా కుప్పంలో అడ్డుకోవాలని చూస్తోంది. అయినా పోలీసులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు' అని పేర్కొన్నారు. 'ఆ లేఖను డీజీపీ వెంటనే వెనక్కి తీసుకోవాలి. దేశంలో పోలీసు రాజ్యాంగం ప్రకారం లోకేశ్‌కు పాదయాత్ర చేసే హక్కు ఉంది. దీన్ని పరిగణనలోకి తీసుకుని అనుమతి ఇవ్వాలి' అని వర్ల డిమాండు చేశారు.

# డీజీపీ అధికారిక ట్విటర్ ఖాతా హ్యాక్

**విన్యూస్ అమరావతి:** డీజీపీ అధికారిక ట్విటర్ ఖాతా హ్యాక్ అయింది. ఈ ఖాతాలో ఓ అశ్లీల చిత్రాన్ని పోస్టు చేసి.. దానికి సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడంతో ఈ విషయం వెలుగు చూసింది. అప్రమత్తమైన పోలీసు సాంకేతిక సేవల విభాగం ఆ పోస్టులన్నింటినీ తొలగించింది. ఈ వ్యవహారంపై విజయవాడలోని సైబర్ నేరాల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో ఆదివారం కేసు నమోదైంది. 'డీజీపీగా గౌతమ్ సవాంగ్ ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన ట్విటర్ ఖాతా ఇది. 2020 ఫిబ్రవరి నుంచి ఈ ఖాతా క్రియాశీలకంగా లేదు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే దీన్ని హ్యాక్ చేశారు. అసభ్యకరమైన ఫొటోలకు ఈ ఖాతా నుంచి లైకులు కొడుతూ, వాటిని పోస్టు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని పోలీసు సాంకేతిక సేవల విభాగం డీఐజీ పీహెచ్‌డీ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు

# గణతంత్ర కవాతుకు 'కోనసీమ ప్రభల తీర్థం' శకటం



దిల్లీ: కోనసీమ పల్లెల్లో సంక్రాంతి సంబరాలను గణతంత్ర దినోత్సవ కవాతులో ఆంధ్రప్రదేశ్ శకటం ఆవిష్కరించనుంది. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కర్తవ్య పథ్‌లో గురువారం నిర్వహించే కవాతులో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి 'కోనసీమ ప్రభల తీర్థం' నేపథ్యంగా శకటాన్ని రూపొందించారు. కోనసీమ ప్రభల తీర్థానికి 450 ఏళ్లకుపైగా చరిత్ర ఉంది. టేకు చెక్కలు, వెదురు బద్దలు, తాటి శూలం, మర్రి ఊడలు, రంగుల నూలు దారాలు, నెమలి పింఛాలు, వరి కంకులు, కూరగాయలతో రూపొందించిన ప్రభలు ఏపీ శకటంపై కనువిందు చేయనున్నాయి. ప్రజలంతా కరవుకాటకాలు లేకుండా సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో ప్రభల తీర్థం నిర్వహిస్తారని పౌర సంబంధాలశాఖ జాయింట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. కోనసీమలో ప్రభల తీర్థానికి ప్రభలు ఎలా తీసుకెళతారు.. పచ్చని పొలాల మధ్య నుంచి ఎద్దుల బండిపై ఓ కుటుంబం తీర్థానికి ఎలా వెళుతుందనే విషయాన్ని కళ్లకు కట్టేలా శకటంపై తీర్చిదిద్దామని ఆయన చెప్పారు. తీర్థంతో పాటు సంప్రదాయ గరగ నృత్యాన్ని ప్రదర్శిస్తామని వెల్లడించారు. శకటంపై నిజమైన కొబ్బరి చెట్లను అమర్చినట్లు ఆయన తెలిపారు.



# రష్మిక ఫ్యాషన్ సెన్స్ మిస్ ఫైరైందిలా

మిషన్ మజ్ను ప్రివ్యూ స్క్రీనింగ్ తర్వాత రష్మిక మందన్న వరస ఫోటోషూట్లతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ముంబై మీడియా ముందు రష్మిక హొయలు ప్రస్తుతం నెటిజనుల్లో ట్రెండీ టాపిక్ గా మారాయి. తాజాగా రష్మిక షేర్ చేసిన ఓ వీడియోలో తన ఫ్యాషన్ సెన్స్ తో ఇబ్బందికి గురవుతున్నట్టుగా కనిపించింది.నిజానికి బాలీవుడ్ కల్చర్ కి ఇంకా రష్మిక అలవాటు పడలేదు. అక్కడ స్టార్ స్టడ్ క్యాట్ వాక్ భామలతో పోటీపడుతూ తన అందాలను ఆరబోయాలన్నా అది అంత సులువుగా కనిపించడం లేదు. ఇంతకుముందు గుడ్ బై సినిమా ప్రమోషన్స్ లోను రష్మిక ఫ్యాషన్ సెన్స్ పరంగా తడబడింది. సరైన ఎంపికలు కనిపించలేదు. అలాగే ఇప్పుడు మిషన్ మజ్ను ప్రచారంలోను ఇదే తడబాటు కనిపిస్తోంది. తాజాగా రష్మిక ఎంపిక చేసుకున్న డార్క్ బ్లూ టాప్ కొంత ఎబ్బెట్టుగానే కనిపిస్తోందనేది నెటిజనుల వాదనదానికి ఖాకీ రంగు డఫెల్ ఫ్యాంట్ అసలే సూట్ కాలేదు. ఫ్యాషన్ మిస్ ఫైరైంది. రష్మిక ఎంత ట్రై చేసినా ప్యారిస్ ఫ్యాషన్ హంసల్ని తలపించలేదు. కనీసం ముంబై క్యాట్ వాక్ భామలను కొట్టేయలేదు! అంటూ కామెంట్లు చేస్తున్నారు ఈ వీడియో వీక్షించాక. రష్మిక సౌత్ యాటిట్యూడ్ ఉన్న ఒక నటి మాత్రమే. తనను తాను ఫ్యాషన్ క్వీన్ గా మలుచుకోవడానికి ఇంకా చాలా సమయం పడుతుందని వ్యాఖ్యానిస్తున్నారు ఇటీవల సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి మిషన్ మజ్ను స్క్రీనింగ్ లో కనిపించిన రష్మిక ఇలా వరుస ఫోటోషూట్లతో విరుచుకపడుతోంది. ఈ ప్రీమియర్ షోలో మృణాల్ ఠాకూర్- కరణ్ జోహార్- మనీష్ మల్హోత్రా- నిర్మాత అమన్ గిల్- నోరా ఫతేహి- రియా చక్రవర్తి- కిమ్ శర్మ- షరీబ్ హష్మీ కనిపించారు. వీళ్లతో పాటు సిద్ధార్థ్ తన ప్రియురాలు కియారా అద్వానీతో స్క్రీనింగ్ కు హాజరయ్యారు.కథంతా లీక్ అయిందిగా.మిషన్ మజ్ను 1970 కాలంలో సాగే గూఢచర్య థ్రిల్లర్ మూవీ. ఈ చిత్రంలో మల్హోత్రా సరిహద్దులో దేశాల అణు సామర్థ్యం గురించి కీలకమైన సమాచారాన్ని అందించడానికి పాకిస్థాన్ కి రహస్యంగాంటెలిజెన్స్ ఏజెంట్ పాత్ర´లో కనిపిస్తారు. ఈ సినిమా జనవరి 20న నెట్ ఫ్లిక్స్ లో విడు దల కానుంది. లో శ్రీవల్లి హంగామారష్మిక మందన్న ఇటీవల వరుస షెడ్యూళ్లతో బిజీబిజీగా ఉంది. ప్రస్తుతం



సీనియర్ హీరోల్లో ఒకరైన విక్టరీ వెంకటేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవస´రం లేదు. ఆయన కామెడీ టైమింగ్ ఎమోషనల్ పర్ఫార్మెన్స్ తో ప్రేక్ష ఒకుల్లో తనకంటూ చెరగని ముద్ర వేసు కున్నారు. అయితే క్లాస్ అండ్ మాస్ ఆడియన్స్ ను మెప్పిం చడం ఆయన ఒక్కరికే సాధ్యం. అయితే అటు సీనియర్ హీరోలతో పాటు కుర్రహీరోలకు కూడా గట్టి పోటీని ఇస్తున్నారు. ఎఫ్2 తో పాటు ఎఫ్3 సినిమాలో అద్భుతంగా నటించి మరో రెండు హిట్లను ఆయన ఖాతాలో వేసుకున్నారుప్రస్తుతం ఈయన ల్యాండ్ మార్క్ సినిమాగా వెంకటేష్ 75వ సినిమా రాబోతుంది. ఈ సినిమా కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టి ఆయన కెరియర్ లో ఓ మైలురాయిగా నిలవాలని అంతా కోరుకుంటున్నారు. ఈ క్రమంలో హిట్ 2 సినిమా డైరెక్టర్ శైలేష్ కొలనుతో వెంకీ మామకు ఓ కథ చెప్పారంట. ఈ కథకు వెంకటేష్ ఫిదా అయి ఓకే చెప్పారట. దీంతో వీరిద్దరి కాంబోలో సినిమా తెరకెక్కబోతోంది. అయితే ఫిబ్రవరి నెలలోనే సినిమా షూటింగ్ కూడా ప్రారంభం కాబోతున్నట్లు సమాచారంఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన కేజీఎఫ్ ఫ్రేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈమె నటించింది మూడు సినిమాల్లోనే అయినప్పటికీ కేజీఎఫ్ రెండు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. మూడోది.యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను హీరో వెంకటేష్ హీరోయిన్ శ్రీనిధి శెట్టిల చివరి సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్లుగానే నిలిచాయి. ఈ ముగ్గురి కాంబోలో రాబోతున్న చిత్రం కూడా అంతకు మించిన హిట్టుగా నిలుస్తుందని చాలా మంది భావిస్తున్నారుఅయితే డైరెక్టర్ శైలేష్ కొలను హిట్ 3 సినిమా పనుల్లో బిజీగా ఉంటారని అందరూ భావించినప్పటికీ... ఆయన పలువురు కామెంట్లు చేయడంతో.. హిట్ 3 ని అంతకు మించిన రేంజ్ లో

# దృశ్యం పాప అందాల దాడి..!



9 ఏళ్ల క్రితం వచ్చిన వెంకటేష్ దృశ్యం సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన మళయాళ పాప ఎస్తేర్ అనీల్ 2021లో వచ్చిన దృశ్యం 2 లో కూడా నటించింది.అయితే దృశ్యం వచ్చి 9 ఏళ్లు అవుతుండగా ఆ సినిమాలో చిన్న పాపగా అనిపించిన ఎస్తేర్ అనీల్ ఇప్పుడు పెద్ద అమ్మాయి అయ్యింది. ప్రస్తుతం ఈ 21 ఏళ్ల కుమారి చైల్డ్ ఆర్టిస్ట్ గా కాదు ఇక మీద హీరోయిన్ గా చేయాలని ఫిక్స్ అయ్యింది. అందుకే తన మార్క్ గ్లామర్ షోతో అలరిస్తుంది17 18 ఏళ్లకే హీరోయిన్స్ అవుతున్న ఈ టైం లో 21 ఏళ్ల ఎస్తేర్ తనకు ఏం తక్కువ కాదని రెచ్చిపోతుంది. అంతకుముందే హాట్ ఫోటో షూట్స్ తో అదరగొట్టిన ఎస్తేర్ అనీల్ లేటెస్ట్ గా రెడ్ కలర్ డ్రెస్ లో పరువాల వల వేస్తుందిగ్లామర్ ఫీల్డ్ లో నెగ్గుకు రావాలంటే స్కిన్ షో కంపల్సరీ ఆ విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ లో ఉంది ఎస్తేర్ అనీల్. అయితే చైల్డ్ ఆర్టిస్ట్ గా ఆమెని చూసి ఇష్టపడిన కొందరికి ఆమె ఇలా ఎక్స్ పోజ్ చేస్తుంటే నచ్చట్లేదు. కానీ ఆడియన్స్ మాత్రం ఎస్తేర్ గ్లామర్ ట్రీట్ ని ఎంజాయ్ చేస్తున్నారు.తమ సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం లో హీరోయిన్స్ గ్లామర్ షోతో రెచ్చిపోవడం చాలా కామన్ అయ్యింది. సినిమా ఛాన్స్ లు ఎలా ఉన్నా ఫోటో షూట్స్ విషయంలో చితక్కొట్టేస్తున్నారు. అందుకే వారికి ఏమాత్రం తగ్గకుండా ఎస్తేర్ అనీల్ కూడా గ్లామర్ షో చేస్తుంది. ముఖ్యంగా తన అందాల విందుతో కుర్రాళ్లని డిస్టర్బ్ చేయాలని ఫిక్స్ అయ్యింది అమ్మడు.తెలుగులో ఒక మంచి అవకాశం కోసం చూస్తున్న ఎస్తేర్ ఈసారి హీరోయిన్ గా చేయాలని ఫిక్స్ అయ్యింది. మరి హీరోయిన్ గా ఎస్తేర్ గ్రాఫ్ ఎలా ఉంటుంది. కథానాయికగా అమ్మడు ఏ రేంజ్ లో మెప్పిస్తుంది అన్నది చూడాలి.



## చీకటి గదిలో టైట్ అందాలతో చితగ్గొట్టిన ముద్దుగుమ్మ

చీకటి గదిలో చితక్కొట్టుడు సినిమా పెద్దగా ఆడకపోయినా కూడా సినిమాకు మంచి పబ్లిసిటీ దక్కింది. ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ నిక్కీ తంబోలీకి కూడా మంచి పేరు వచ్చింది. ఆ సినిమాలో అందాల ఆరబోత విషయంలో మరో లెవల్ అన్నట్లుగా నిక్కీ తన అందంతో ఆకట్టుకున్న విషయం తెల్సిందే.హీరోయిన్ గా నిక్కీ ఆ తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందని అంతా భావించారు. కానీ ముద్దుగుమ్మ ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కించుకోలేక పోయింది. కాంచన 3 మరియు తిప్పర మీసం సినిమాల్లో నటించిన ఈ అమ్మడికి బిగ్ బాస్ లో వరుసగా రెండు సార్లు ఈ అమ్మడు ఛాన్స్ దక్కించుకుని హిందీ ప్రేక్షకుల్లో మంచి ఆధరణ సొంతం చేసుకుందిబుల్లితెర.. వెండి తెర మరియు ఓటీటీ ఇలా ఎక్కడ ఛాన్స్ వస్తే అక్కడ సందడి చేస్తూ ఉన్న నిక్కీ తంబోలీ మరో వైపు సోషల్ మీడియాలో షేర్ చేసే అందాలు ఆమె అభిమానులకు మతి పోగొడుతున్నాయి. ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత విషయంలో మరోసారి హద్దులు ఉండవని ఈ ఫోటోలతో అర్థం అవుతుందితాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోల్లో టైట్ టాప్ లో తన ఎద సౌందర్యంను చూపిస్తూ కవ్విస్తూ ఉంది. ఒక చేయి పైకి లేపి మరీ హొయలు పోతూ చెమటలు పట్టిస్తోంది. ఇలాంటి ఫోజ్ లు ఇస్తే చూసి తట్టుకోవడం ఎలా అమ్మడు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. నిక్కీ అందాల విందు ముందు ముందు మరింత రంజుగా ఉండే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# బికినీలో సెగలు రేపుతున్న మౌనీరాయ్



బాలీవుడ్ భామల అందాల ప్రదర్శనకి హద్దే ఉండదు. సెలబ్రిటీ ఫేమ్ ని హిందీలో మెయింటేన్ చేయాలన్నా అవకాశాలు సొంతం చేసుకొని దర్శకుల దృష్టిలో పడాలన్నా కూడా వారికి కచ్చితంగా తన అందాలని తెరిపారా చూపించాల్సిందే. ఈ మధ్యకాలంలో బాలీవుడ్ బ్యూటీస్ తన అందాన్ని తన ఆదాయంగా కూడా మార్చుకుంటున్న సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో ప్రస్తుతం సమాజాన్ని శాసిస్తుంది. ఇక స్మార్ట్ ఫోన్ లో సోషల్ మీడియాని ప్రపంచ వ్యాప్తంగా 90 శాతం మంది ఫాలో అవుతూ ఉంటారు. అందులో అందరిని ఎక్కువగా ఆకర్షించేది అంటే ఎంటర్టైన్మెంట్ అని చెప్పాలి. అందులో కూడా హీరోయిన్స్ అయితే ఇంకా ఎక్కువ మంది ఎట్రాక్ట్ చేస్తారు. హీరోలు హీరోయిజంతో ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకుంటే హీరోయిన్స్ మాత్రం తమ అందం ఆకర్షణతో ఎక్కువగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకుంటారు. కుర్రకారు ఎక్కువగా హీరోయిన్స్ అందాలని ఆశ్వాదిస్తూ ఉంటారు. ఈ కారణంగా హీరోయిన్స్ హాట్ హాట్ ఫోటోలకి ఇన్స్టాగ్రామ్ లో లక్షల వ్యూస్ వస్తూ ఉంటాయి.హాట్ నెస్ కి ఎప్పుడు కూడా డిమాండ్ ఉంటుందని హీరోయిన్స్ ఫోటోలు చూస్తుంటే అనిపిస్తుందిబాలీవుడ్ లో ఒకరిని మించి ఒకరు ఇన్స్టాగ్రామ్ లో అందాల ప్రదర్శన చేస్తూ మౌనీ రాయ్. ఈ అమ్మడు రీసెంట్ గా బ్రహ్మాస్త్ర సినిమాలో పవర్ ఫుల్ విలన్ పాత్రలో నటించి మెప్పించింది.ఇదిలా ఉంటే తాజాగా టెంప్టింగ్ ఫోజులతో మెస్మరైజ్ చేసే విధంగా ఫోటో షూట్ చేసుకుంది.







Ownedy by EDITOR and Publisher: PREMNATH THOKALA, 26/152, Buttaipet,Machilipatnam, krishna Dist., Printed at Sri Lakshmi ofset Printer binders, D. no : 32- 26- 126/ 13, opp BSNk Bgavan, chuttagunta, Vijayawada-4 Ph : 08672227347.. cell 9848667347- RNi NO :APTEL/2015/65279